ప్రజా విశ్వంభర V3 NEWS

# 'అక్క' సిరీస్ చేయడానికి ప్రధాన కారణం అదే..



కీర్తి సురేష్ నుంచి రాబోతున్న లేటెస్ట్ క్రైమ్ డ్రామా అండ్ లేడీ గ్యాంగ్‌స్టర్ సిరీస్ 'అక్క'. ఇందులో కీర్తి సురేష్ ఇదివరకు ఎన్నడు కనిపించని ఓ విభిన్న క్యారెక్టర్‌లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నది. ధర్మరాజ్ శెట్టి దర్శకత్వం వహించిన ఈ సిరీస్‌లో కీర్తి సురేష్ (అక్క పాత్రలో), రాధికా ఆప్టే (రుద్ర పాత్రలో), తన్వీ అజ్మీ, విశాఖ్ నాయర్, మహేష్ మంజ్రేకర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వైఆర్‌ఎఫ్ ఎంటర్‌టైన్మెంట్ నిర్మాణంలో రూపొందిన ఈ సిరీస్ ఈనెల 30వ తేదీ నుంచి ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కాబోతున్నది. ఇందులో భాగంగా వరుస ఇంటర్వ్యూస్‌లో పాల్గొంటున్నారు చిత్ర బృందం. ఈ క్రమంలోనే తన పాత్రకు సంబంధించిన పలు ఆసక్తిర విశేషాలు పంచుకుంది కీర్తి సురేష్. 'ఈ సినిమాలో నేను భవాని అనే పాత్రలో కనిపిస్తాను. ఇప్పటి వరకు నేను పోషించిన పాత్రల్లో అత్యంత ప్రత్యేకమైన అండ్ చిరస్మరణీయమైన పాత్ర ఇది. రాధిక ఆప్టేతో కలిసి పనిచేయడం చాలా బాగుంది. ఈ పాత్రలు కథకు చాలా ఇంపార్టెంట్. వీటి మధ్య ఉండే పరస్పర సంబంధం కథనానికి మరింత ఉత్కంఠను కలిగిస్తుంది. ఇంకో ముఖ్య విషయం ఏంటంటే.. అక్క ద్వారా నేను నెట్‌ఫ్లిక్స్ అండ్ YRF ఎంటర్‌టైన్మెంట్ సంస్థలతో కలిసి మొదటిసారిగా ఒక వెబ్ సిరీస్ చేస్తున్నాను. ఈ కథలో ఉంటే ప్రత్యేకత, కథ ఈ ప్రాజెక్ట్ వైపు నన్ను ఆకర్షించిన అంశాలు. ప్రేక్షకులు ఈ ప్రపంచంలో లీనమై, కథ ముందుకు సాగుతున్న కొద్దీ 'భవాని' పాత్రలోని వివిధ కోణాలను చూస్తూ ఎంజాయ్ చేస్తారని నేను ఆశిస్తున్నా.. ఈ సిరీస్ అక్టోబర్ 30న విడుదల కానుంది.. తప్పకుండా అందరూ చూడిండి' అంటూ తన పాత్రకు సంబంధించిన విశేషాలు పంచుకుంది కీర్తి.

# ఇది నాకు గ్రేట్ కంబ్యాక్



చాలా గ్యాప్ తర్వాత 'నా వైఫ్ మిస్సింగ్'తో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చింది హీరోయిన్ శ్వేతా బసు ప్రసాద్. 'కొత్త బంగారు లోకం' చిత్రంతో సూపర్ హిట్ జోడిగా గుర్తింపు తెచ్చుకున్న వరుణ్ సందేశ్, శ్వేతాబసు ప్రసాద్ మరోసారి జతకట్టిన ఈ సిరీస్ ఆహా ఒరిజినల్‌లో తాజాగా తెలుగుతో పాటు తమిళంలోనూ స్ట్రీమింగ్‌కు వచ్చింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో హీరోయిన్ శ్వేతాబసు ప్రసాద్ మాట్లాడుతూ.. 'నా వైఫ్ మిస్సింగ్ సినిమా స్క్రిప్ట్ విన్నప్పుడు స్వప్న అనే క్యారెక్టర్‌కు మంచి ఆర్క్ ఉంది అనిపించింది. ఇది నాకు గ్రేట్ కంబ్యాక్ అని ఫీల్ అవుతున్నా. ఇన్నేళ్ల గ్యాప్ తర్వాత వరుణ్‌తో కలిసి నటించడం సంతోషంగా ఉంది. స్వాతి లాంటి డెడికేటెడ్ డైరెక్టర్‌తో వర్క్ చేయడం హ్యాపీగా ఉంది. ఈ అవకాశం నాకు కల్పించిన ఆహాకు థ్యాంక్స్ చెబుతున్నా. వరుణ్ నా సోల్ మేట్. తెలుగు సినిమా ఇండస్ట్రీకి తిరిగి రావడం నా ఇంటికి వచ్చిన ఫీల్ కలిగిస్తోంది. ఈ సినిమాను మీరు బాగా ఇష్టపడతారని నమ్ముతున్నా' అంటూ ఎమోషనల్ కామెంట్స్ చేసింది.

# మాజీ పోలీస్ అధికారిగా సూర్య



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ డ్రామా 'సీన్'. ఈ హై వోల్టేడ్ యాక్షన్ సినిమాకు 'ఆవేశం' ఫేమ్ జీతూ మాధవన్ దర్శకత్వం వహిస్తుండగా.. తాజా ఇంటర్వ్యూలో సినిమా విశేషాలు పంచుకున్నాడు. 'పోలీసు శాఖ నుంచి వైదొలిగిన ఒక మాజీ అధికారి (సూర్య)కి, పాత కేసును దర్యాప్తు చేసే బాధ్యత అప్పగించబడుతుంది. అయితే, అతనికి సహాయం చేయడానికి ఎవరూ లేకపోవడంతో, స్వయంగా ఒక బృందాన్ని ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించుకుంటాడు. అలా ఏర్పడిన ఆ బృందం చాలా విభిన్నంగా, అసాధారణ వ్యక్తులతో కూడి ఉంటుంది. వారితో కలిసి జీవించడం ఒక ఎత్తు అయితే, వారితో కలిసి దర్యాప్తు చేయడం అంతకంటే పెద్ద సవాలుగా మారుతుంది.మరోవైపు, వారికి పోటీగా ఒక క్రమశిక్షణ కలిగిన బృందం ఉంటుంది. ఈ విచిత్రమైన బృందం చేసే దర్యాప్తు, వారి మధ్య ఉండే సంబంధాలు, ఈ క్రమంలో ఎదురయ్యే హాస్యభరితమైన సన్నివేశాల చుట్టూ ఈ చిత్రం సాగుతుంది. కుటుంబంతో కలిసి ఆస్వాదించదగ్గ చక్కని కథ ఇది' అని తెలిపాడు. 2D ఎంటర్‌టైన్‌మెంట్స్, జగరం స్టూడియోస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. సుశిన్ శ్యామ్ సంగీతాన్ని అందిస్తున్నారు. నజ్రియా నజీమ్ హీరోయిన్‌గా నటిస్తుండగా, 'ప్రేమలు' ఫేమ్ మలయాళ నటుడు నస్లెన్ కీలక పాత్రలో పోషిస్తున్నాడు. దీపావళి కానుకగా నవంబర్ 6, 2026న థియేటర్లలో విడుదల కాబోతున్నది.

# పెళ్లి వార్తలపై తేజ సజ్జా క్లారిటీ

యువ నటుడు తేజ సజ్జా త్వరలో పెళ్లి చేసుకోబోతున్నారంటూ ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. దీనిపై ఆయన క్లారిటీ ఇచ్చారు. డిసెంబరులో రాజస్థాన్‌లోని ఉదయ్‌పుర్‌లో తాను డెస్టినేషన్ వెడ్డింగ్ చేసుకోబోతున్నట్లు వెల్లడించారు. నవంబరులో నిశ్చితార్థం చేసుకోబోతున్నట్లు పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో వివాహ వేడుక జరుగుతుందన్నారు. ఆ తరువాత హైదరాబాద్‌లో రిసెప్షన్ నిర్వహిస్తామన్నారు. తమది పెద్దలు కుదిర్చిన సంబంధమని, వధువు కుటుంబానికి సినీ పరిశ్రమతో సంబంధాలు లేవని తేజ చెప్పారు. వారి కుటుంబం టెక్నాలజీ వ్యాపారంలో ఉన్నట్లు తెలిపారు. 'హనుమాన్', 'మిరాయ్' చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న తేజ ప్రస్తుతం 'ట్రైటర్స్' రియాలిటీ షోకు హోస్ట్‌గా వ్యవహరిస్తున్నారు. 'జాంబీ రెడ్డి' సీక్వెల్‌తో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు.



# ఏదో ఒక విషయంలో ట్రోల్ చేస్తూనే ఉన్నారు: రష్మిక



ఇండస్ట్రీకి వచ్చిన నాటి నుంచి ఏదో ఒక విషయంలో తనను ట్రోల్ చేస్తూనే ఉన్నారని నటి రష్మిక తెలిపారు. హిందీ సినిమాల్లో దక్షిణాది యాసతో మాట్లాడుతున్నారంటూ తనపై వస్తోన్న ట్రోలింగ్‌పై ఆమె తాజాగా స్పందించారు. తన సహజమైన యాసను తప్పుగా చూడటంలో అర్థం లేదన్నారు. విజయ్ దేవరకొండతో కలిసి 'కాఫీ విత్ కరణ్' టాక్ షోలో పాల్గొన్న ఆమె.. సినిమాల్లో నటన, భాష, డైలాగులు చెప్పే విధానం.. ఇలా తన కెరీర్ ప్రారంభం నుంచి ఏదో ఒక విషయంలో విమర్శలు ఎదుర్కొంటూనే ఉన్నానని చెప్పారు. అయితే, వాటి కారణంగా తనకు తాను హద్దులు విధించుకోవాలని ఎప్పుడూ అనుకోలేదన్నారు.

"నేను దక్షిణాది యాస పలుకుతున్నట్లు కొందరు అంటున్నారు. నేను అక్కడి నుంచే వచ్చాను. కాబట్టి నాకు ఆ యాస ఉంటుంది. అలా కాకుండా మరోలా ఉండాలని అనుకోవడం సమంజసం కాదు. నేను సినీ పరిశ్రమలోకి వచ్చినప్పటి నుంచి ఇలాంటి విమర్శలు, ట్రోలింగ్ ఎదుర్కొంటూనే ఉన్నాను. నా నటన, భాష, యాస.. ఇలా దేనినీ వదలడం లేదు. కానీ, నేను మాత్రం వీటి కారణంగా నా అవకాశాలకు అడ్డుకట్ట వేసుకోవాలనుకోలేదు. ఒక్క భాషకే పరిమితం కావాలని అనుకోలేదు" అని రష్మిక వివరించారు. వేర్వేరు భాషల్లో సినిమాలు చేస్తున్నప్పుడు డబ్బింగ్ విషయంలోనూ తాను ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని రష్మిక తెలిపారు. తన పాత్రకు మరో డబ్బింగ్ ఆర్టిస్టు గొంతు బాగుంటుందని దర్శకులు భావిస్తే తనకు ఎలాంటి అభ్యంతరం లేదని చెప్పినట్లు వెల్లడించారు. అయితే, ఇప్పటివరకు తన దర్శకులంతా తనతోనే డబ్బింగ్ చెప్పించేందుకు ఆసక్తి చూపారని పేర్కొన్నారు. "వాళ్లు నాతోనే డబ్బింగ్ చెప్పించాలనుకున్నారు. ఇది నాకు గొప్పగా అనిపించింది. ఎందుకంటే, ఇన్ని భాషల్లో డబ్బింగ్ చెప్పడం చాలా కష్టమైన పని. దానిని నేను చేయగలిగితే అంతకంటే సంతోషం మరొకటి ఉండదు" అని రష్మిక తెలిపారు.

# మాయలేడీ రిలీజ్ డేట్ ఫిక్స్



యంగ్ టాలెంటెడ్ హీరో, ప్యాషనేట్ ప్రొడ్యూసర్ రాకేష్ వర్రే చేస్తున్న కొత్త సినిమా "మాయలేడి". ఈ సినిమాలో రాకేష్ వర్రే హీరోగా నటిస్తూ క్రేజీ యాంట్స్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. రాకేష్ వర్రే గతంలో క్రేజీ యాంట్స్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఎవరికీ చెప్పొద్దు, పేకమేడలు వంటి కంటెంట్ ఓరియెంటెడ్ మూవీస్ర్మిచి అందరి ప్రశంసలు పొందారు. ఇప్పుడు "మాయలేడి"తో మరో ఇంట్రెస్టింగ్ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ సినిమాను దర్శకుడు ప్రశంకర్ రూపొందిస్తున్నారు. మధుమిత సర్కార్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ రోజు ఈ సినిమా రిలీజ్ డేట్‌ను మేకర్స్ అనౌన్స్ చేశారు. నవంబర్ 13న ఈ చిత్రాన్ని వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తున్నట్లు ప్రకటించారు. ప్రమోషనల్ కంటెంట్‌తో ఈ సినిమా ఇప్పటికే మూవీ లవర్స్‌లో మంచి బజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రం నుంచి రిలీజ్ చేసిన లిరికల్ సాంగ్స్, టీజర్ హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకున్నాయి. థియేటర్స్ లోనూ ప్రేక్షకుల నుంచి ఇలాంటి ఆదరణే తమ సినిమాకు దక్కుతుందనే కాన్ఫిడెన్స్‌తో ఉన్నారు మూవీ టీమ్.

# 'రోమియో జూలియట్'రాకకు అంతా సిద్ధం



హర్షిత్ రెడ్డి, విశాఖ ధిమాన్ జంటగా నటిస్తున్న లేటెస్ట్ లవ్ ఎంటర్‌టైన్మెంట్ 'రోమియో జూలియట్'. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ సినిమా థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. 'రోమియో జూలియట్' నవంబర్ 13న గ్రాండ్ థియేట్రికల్ విడుదలకు రాబోతున్నట్లు తెలుపుతూ విడుదల చేసిన పోస్టర్ రొమాన్స్, యాక్షన్ అంశాల కలయికతో ఆకట్టుకుంటోంది. పోస్టర్‌లో హర్షిత్ సన్‌గ్లాసెస్ ధరించి, చేతిలో గన్‌తో స్టైలిష్‌గా కనిపిస్తుండగా.. విశాఖ ధిమాన్ ఎరుపు రంగు దుస్తుల్లో అందంగా అలరిస్తుంది. చుట్టూ ముళ్ల తీగలు, ఎర్ర గులాబీలు, గాలిలో ఎగురుతున్న పూలరేకులు సినిమాలో ఉండే లవ్ యాంగిల్‌ను పరిచయం చేస్తున్నాయి. కాగా.. భార్గవ్ మాచర్ల రచన, దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ సమర్పిస్తుండగా, నవరస ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సుందీప్ ఎన్, వెంకటేశ్వరరావు చల్లగుళ్ల నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో వైవా హర్ష, సిరి హనుమంత్, ప్రసాద్ బెహరా, ప్రభాస్ శ్రీను, అజయ్ ఘోష్, అజయ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇక ఇప్పటికే ఈ సినిమా నుంచి రెబల్ స్టార్ ప్రభాస్ చేతుల మీదగా గ్లింప్స్ రిలీజ్ చెయ్యగా.. సూపర్ బజ్ ఏర్పడింది. ఇప్పుడు వదిలిన ఈ పోస్టర్ మరింత ఆకట్టుకుంటోంది.

# RC17 కోసం చరణ్ కొత్త లుక్!

మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం తన తదుపరి చిత్రం RC17 కోసం సిద్ధం అవుతున్నాడు. దర్శకుడు సుకుమార్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రం నుంచి తాజాగా క్రేజీ అప్డేట్ ప్రజెంట్ నెట్టింట సందడి చేస్తుంది. RC17 కోసం చరణ్ జుట్టు పెంచుతున్నట్లు కోలీవుడ్ వర్గాల్లో ప్రచారం జరుగుతుండగా.. ఇటీవల ఆయన పోనీటెయిల్‌తో కనిపించడంతో ఈ ఊహాగానాలకు మరింత బలం చేకూరింది. గతంలో సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన రంగస్థలం సినిమాలో చరణ్ తన సహజసిద్ధమైన, రఫ్ లుక్‌తో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఇక మగధీరలో యోధుడిగా, ధృవలో స్టైలిష్ పోలీస్ అధికారిగా, ఇటీవల పెద్దిలో గడ్డం, పొడవాటి జుట్టుతో కనిపించి తన పాత్రలకు తగ్గట్టుగా రూపాన్ని మార్చుకోవడంలో ఆయన ప్రత్యేకత చాటుకున్నారు. ఇప్పుడు RC17 కోసం సుకుమార్ ఎలాంటి లుక్‌ను ఎంపిక చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది. ఈ సినిమా ప్రారంభోత్సవం త్వరలో జరగనున్నట్లు సమాచారం. ఇందులో సారా అర్జున్ హీరోయిన్‌గా నటించే అవకాశముందని, అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించనున్నారని ప్రచారం జరుగుతున్నప్పటికీ, దీనిపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రాలేదు. ప్రజెంట్ ఈ వైరల్ వార్తలతో రామ్ చరణ్, సుకుమార్ RC17 పై ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెరిగింది.



Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. RNI No : TGTEL/25/A1676, Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com